




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 6 జూన్ 2025




## చలం పాలెం గంగమ్మను దర్శించుకున్న చమర్తి

### -ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



ఓబులవారిపల్లి,మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల పరిధిలోని చలంపాలెం గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని రాజంపేట నియోజకవర్గ, పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే గ్రామంలో అనేక కుటుంబాలతో ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

# విధేయతకు పట్టం

* సామాన్య కార్యకర్తకు సముచిత స్థానం
* బలిజ కమ్యూనిటీకి డిసిఎంఎస్ చైర్మన్
* యర్రగుండ్ల జయప్రకాష్‌కి పదవిపై హర్షం వ్యక్తంచేస్తున్న తమ్ముళ్లు
* ప్రమాణస్వీకారంతో మారనున్న రాజకీయం




**రాయలసీమలో బలిజలకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు బలిజలకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించారు. రైల్వే కోడూరుకి చెందిన బలిజ నేతకు డీసీఎం ఎస్ చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా బలిజలకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన నిరూపించారు. ప్రస్తుతం రైల్వేకోడూరు నియోజకవర్గ సెట్టిగుంటకు చెందిన జయప్రకాష్‌కు డీసీఎంఎస్ పదవి లభించడం, నేడో రేపు ఆయన ప్రమాణ స్వీకారం చేస్తున్నడంతో బలిజల ప్రాధాన్యత పెరగనుందనీ పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:
సామాన్య కార్యకర్తకు సముచిత స్థానం లభించింది. పార్టీ కోసం కష్టపడుతున్న తీరు, ఎన్నో సంవత్సరాల నుండి నాయకుని పట్ల ఉన్న విధేయత, అలాగే రాయలసీమ ప్రాంతంలో బలిజ కమ్యూనిటీకి ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో యర్రగుండ్ల జయప్రకాష్ డీసీఎంఎస్ పదవి రావడంపట్ల అటు రైల్వేకోడూరు టిడిపి నేతలు, సామాన్య కార్యకర్తలు, బలిజ కమ్యూనిటీకి చెందిన వారు కూడా హర్షం వ్యక్తం మిగతా 2లో

## చౌక దుకాణాల్లో మెరుగైన సేవలందించాలి

### -తేడా వస్తే కఠిన చర్యలు తప్పవు -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

పుల్లంపేట,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చౌక దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని, తూకాల్లో ఏమాత్రం తేడా వచ్చినా... ఒక్క గ్రాము తగ్గినా కూడా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులకు సూచించారు. గురువారం ఉదయం పుల్లంపేట మండలం ఎగువ రెడ్డిపల్లి 8ఏ చౌక దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిత్యవసర వస్తువుల పంపిణీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా చౌకదుకాణం ఏయే సమయాల్లో నిర్వహిస్తున్నారు, ఆ దుకాణం పరిధిలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, ఇప్పటివరకు మిగతా 2లో





## మానవ మనుగడ మన చేతుల్లోనే

### -పర్యావరణ మనుగడ చెట్ల పెంపకం తోటే

### -భావితరాల కోసం కన్నా బిడ్డల మొక్కలు పెంచాలి

### -రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట,మేజర్ న్యూస్: భావితరాల కోసం కన్నబిడ్డల్లా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పెంచుకోవాలని రాజంపేట టీడీపీ నియోజకవర్గ పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం మన్నూరు హై స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ సాగించాలంటే పర్యావరణం ఎంతో అవసరం అని, పర్యావరణం కాపాడుకోవాలంటే మొక్కల పెంపకం ఇంకా ఎంతో అవసరం, ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను ఎలా చూసుకుంటారో అలా మొక్కలను కాపాడుకుంటే భవిష్యత్తు బంగారం మాయమై ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం కాపాడి,ప్రతి మిగతా 2లో

## చలం పాలెం గంగమ్మను దర్శించుకున్న చమర్తి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం చలం పాలెం గ్రామంలో గంగమ్మ తల్లి జాతరకు హాజరై అమ్మవారి కరుణ కటాక్షం పొందడం చాలా ఆనందంగా ఉందని, అలాగే మోడల్ విలేజ్ అనేలా ఈ గ్రామం అభివృద్ధి చెందిందని, అద్భుతమైన ఇంటి నిర్మాణాలతో పాటు ఎంతో స్వచ్ఛమైన మనసు గల ప్రజల అభిమానం, పలకరింపు తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన తెలియజేశారు. గంగమ్మ జాతర సందర్భంగా ప్రతి ఇంటిలో బంధువర్గంతో కళకళలాడుతున్న సన్నివేశాలు పాత కాలాన్ని గుర్తు చేస్తున్నాయని, ఇలాంటి ఆత్మీయత కలిగిన గ్రామంలో వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయన తెలియజేశారు.

## చౌక దుకాణాల్లో మెరుగైన సేవలందించాలి



(మొదటి పేజీ తరువాయి)ఎంతమందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు, అలాగే ఆ చౌక దుకాణం పరిధిలో 65 ఏళ్లు పైబడిన వృద్ధులు ఎంతమంది ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందికి ఇంటింటికి డోర్ డెలివరీ చేశారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో ఉదయం సాయంత్రం తప్పనిసరిగా చౌక దుఃఖాన్ని నిర్వహిస్తున్నామని, ఆ చౌక దుకాణం పరిధిలో 65 ఏళ్లు పైబడిన వృద్ధులు 37 మంది ఉన్నట్లు తాసిల్దార్ అరవింద కిషోర్ కలెక్టర్కు వివరించారు. వస్తువుల పంపిణీ సందర్భంగా తూకంలో ఏ మాత్రం తేడా రాకూడదని, లబ్ధిదారుకు ఒక్క గ్రాము తక్కువ ఇచ్చినా కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని, అలాగే 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే తప్పనిసరిగా నిత్యావసర వస్తువులను డోర్ డెలివరీ చేయాలని చౌక దుకాణం డీలర్ కు కలెక్టర్ సూచించారు.అనంతరం ఆ చౌక దుకాణం పరిధిలోని అనంతంపల్లిలో నివసించే 65 ఏళ్లు వయసు పైబడిన కే.వెంకట సుబ్బమ్మ లబ్ధిదారు ఇంటికి వెళ్లి బియ్యం మరియు చక్కెరల వస్తువులను స్వయంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అరవింద కిషోర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి, కోడూరు మండలాల తహసీల్దార్ల కృషికి అభినందనలు

**- ప్రశంసా పత్రాలను అందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి,మేజర్ న్యూస్: గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోనే తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కలికిరి మరియు కోడూరు మండలాల తాసిల్దార్లు ప్రజల సమస్యల పరిష్కారానికి చూపిన కృషిని అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడూరు మండలం చియ్యవరం గ్రామస్తులు, తమ గ్రామంలో గత 25 ఏళ్లుగా పరిష్కరించబడని దారి సమస్య గురించి తాహసిల్దార్ కు పి జి ఆర్ ఎస్లో అర్జీ ద్వారా విన్నవించుకోగా కోడూరు మండలం తాహసిల్దార్ గా పనిచేస్తున్న మహబూబ్ చాంద్, గ్రామస్తులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించారని పేర్కొన్నారు. కరికిలి మండలం పారపట్ల గ్రామంలోని కురువపల్లెలో గత 20 సంవత్సరాలుగా ఉన్న దారి సమస్యను ఆ గ్రామస్తులు రెవెన్యూ సదస్సులలో అర్జీ ద్వారా విన్నవించుకోగా కలికిరి మండలం తాసిల్దారుగా పనిచేస్తున్న మహేశ్వరి బాయ్ ఈ దారి సమస్యను గ్రామస్తులతో మాట్లాడి శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం దొరకని దారి సమస్యలకు చర్చల ద్వారా పరిష్కారం చూపడం. కోడూరు మరియు కలికిరి మండలాల తాసిల్దార్ల నిబద్ధత మరియు సమాజం పట్ల అంకిత భావాలను తెలియజే స్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, తదితరులు పాల్గొన్నారు.



## లాభసాటి వ్యవసాయంలో మెలకువలు గురించి రైతులకు అవగాహన



కలికిరి మేజర్ న్యూస్: రైతులకు లాభసాటి వ్యవసాయంలో మెలకువలను గురించి కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం గుండ్లూరు లో ఏర్పాటు చేశారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి సమన్వయకర్త డాక్టర్ కె. మంజుల పర్యవేక్షణలో గుండ్లూరు గ్రామం నందు ఏడవ రోజు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తగా విచ్చేసిన డాక్టర్ దేవకి మాట్లాడుతూ వరిలో తెగుళ్ళ యాజమాన్యం గురించి, వేరుశనగలో విత్తన శుద్ధి గురించి, టమోటాలో సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించారు. తదుపరి డాక్టర్ గిరినాథ్ మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలయినటువంటి పశు భీమా, మిని గోకులం, ఎన్ ఎల్ ఎం, దాణా కొనుగోలు సంబంధించిన పథకాల గురించి తెలియజేశారు. ఆత్మ, బీటీఎం అమృత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధిత రంగాలలో అందజేస్తున్న సేవల గురించి తెలియజేస్తూ వేరుశనగ పంటతో పాటు కందిని మిశ్రమ పంటగా సాగు చేయాలని రైతులను ప్రోత్సహించారు. చివరగా డాక్టర్ కె నవీన కె.వి.కె. పశు వైద్య శాస్త్రవేత్త మాట్లాడుతూ కెవికె ముఖ్య ఉద్దేశాల గురించి, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ముఖ్య ధ్యేయలను తెలియజేస్తూ పాడి రైతుల సమస్యలకు సమాధానాలు తెలియజేశారు. చివరగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రైతుల చేత చెట్లు నాటించడం జరిగింది.





## మానవ మనుగడ మన చేతుల్లోనేల

(మొదటి పేజీ తరువాయి)ఒక్కరికి ఆయుష్షును అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## విధేయతకు పట్టం



(మొదటి పేజీ తరువాయి)చేస్తున్నారు. ఎందుకంటే రాయలసీమలో బలిజలకు ప్రాధాన్యం ఇయ్యాలని అంశంతో రాజంపేట టికెట్టును బలిజ కమ్యూనిటీకి చెందిన వారికి కేటాయించారు. అయితే గడిచిన ఎన్నికల్లో రాజంపేటలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఓడిపోవడంతో బలిజలకు న్యాయం చేయాలనే వాదన బలంగా వినిపించేది. అయితే బలిజలకు న్యాయం చేయాలి కానీ తప్పనిసరిగా కష్టపడ్డ వారికే న్యాయం చేస్తామనే తీరులో ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని, శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ,యువగలం పాదయాత్రలో మమేకమవుతూ, పార్టీకి అత్యంత నమ్మకస్తుడిగా పేరుగాంచిన బలిజ సామాజిక వర్గానికి చెందిన జయ ప్రకాష్ కు డీసీఎంఎస్ పదవులు లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎందుకు ప్రధాన కారణం గతంలో చెప్పినట్టుగానే సామాజిక వర్గం గాను, పార్టీ విధేయత, కష్టపడే తీరును పరిశీలించిన తర్వాతే పదవులు వస్తాయని గతంలో చంద్రబాబు చెప్పినట్లుగానే నేడు జయప్రకాష్ నామినేటెడ్ పదవి లభించింది.

**మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి**

బలిజలకు ప్రాధాన్యం కల్పిస్తానని చెబుతూ రాజంపేట నియోజకవర్గంలో ఓడిపోయినా అదే సామాజిక వర్గానికి చెందిన మరొక నాయకునికి పదవి కట్టబెట్టడం ద్వారా బలిజలకు న్యాయం చేస్తామన్న మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారు. అలాగే కేవలం కులంతో కాకుండా నాయకుడి పనితీరు, మాట తీరు, నడవడిక, పార్టీ కార్యక్రమాల్లో పనిచేసే తీరు, విధేయత ఇలా అన్ని అంశాలను పరిశీలించి జయప్రకాష్ కు పదవి లభించింది. రైల్వే కోడూరు నియోజకవర్గం లో అందరికీ సుపరిచితుడైన జయప్రకాష్ టిడిపి పార్టీకి నమ్మిన బంటుగా పనిచేస్తున్నారు. ఇప్పటికే అనేక విధాలుగా పార్టీకి సహాయ సహకారాలు అందించడమే కాకుండా చిన్న బాబుకు అత్యంత సన్నిహితుడుగా పేరుగాంచారు. అలాగే బలిజ కమ్యూనిటీలో బలమైన నేతగా ఎదిగే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కమ్మ సామాజిక వర్గం తర్వాత ప్రస్తుతం బలిజ సామాజిక వర్గానికి కూడా నామినేటెడ్ పోస్టులు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సమ న్యాయం చేస్తూ కమ్మ, బలిజ, రెడ్డి నేతలతో పాటు ఇతర సామాజిక వర్గాలకు కూడా అతి త్వరలోనే న్యాయం జరుగుతుందని పలువురు ఆశగా ఎదురుచూస్తున్నారు. మొత్తానికి జయప్రకాష్ కు పదవి లభించడంతోపాటు ఆయన ప్రమాణ స్వీకారం తో రైల్వే కోడూరు తో పాటు రాయలసీమలోని ఇతర ప్రాంతాల్లో కూడా బలిజ సామాజిక వర్గంలో కొంత సంతృప్తి కనిపిస్తుంది. ఆల్ ద బెస్ట్ డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్.

## శ్రీతులసి ఎడ్యుకేషనల్ అకాడమీ నూతన భవన ప్రారంభోత్సవం

రైల్వేకోడూరు మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని లక్ష్మీనగర్లో శ్రీ తులసి ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన నూతన పాఠశాల భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై, భవనాన్ని సందర్శించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో కూడిన పాఠశాల భవనాల నిర్మాణం వల్ల విద్యార్థులకు బలమైన శిక్షణ వాతావరణం ఏర్పడుతుందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఈ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. తులసి ఎడ్యుకేషనల్ అకాడమీ స్థాపకురాలు తులసి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, పాల్గొన్నారు.





## తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటిన ఆర్డీవో

**పీలేరు మేజర్ న్యూస్:** ప్రపంచ వనమోహత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా పీలేరు తాసిల్దార్ కార్యాలయంలో గురువారం రాయచోటి రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ .శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మహోత్సవలను పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛంద సంస్థలలో మొక్కలు నాటి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మన రాష్ట్రంలో కోటిమొక్కలు నాటారని దీనితోపాటు పర్యావరణాన్ని కాపాడుటకు ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని ఆయన తెలిపారు. తాసిల్దార్ భీమేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీరాజ్ కార్యదర్శులు కలిసి ఒక ప్రణాళికలను రూపొందించి పీలేరు మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలం గా తీర్చిదిద్దుటకు త్వరలో అన్ని గ్రామాలలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



## మద్యం మత్తులో గాయపడి వ్యక్తి మృతి...



రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం బెస్త పల్లి గ్రామం వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. రాజంపేట జీకేఎస్ఆర్ కళ్యాణ మండపం లో పెళ్ళికి వెళ్ళి ఒదేటి వారిపల్లి కి తన మేనల్లుడి తో తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మేదూరి వెంకటేష్ (48) మృతి చెందాడు. మేనల్లుడి తో కలిసి మద్యం సేవించి ఆటో లో వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. అల్లుడు ఆటో నడుపు తుండగా, వెంకటేష్ మద్యం మత్తులో తల ఆటో బయటికి పెట్టి వెనక సీట్లో పడుకున్నాడు. ఈ క్రమంలో టెంపో తలకు తగలడంతో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కంగారపడిన అల్లుడు హుటాహుటిన ఒదేటి వారిపల్లి తీసుకొని వెళ్ళాడు. కొన ఊపిరితో ఉండగా వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి అదే ఆటోలో తరలించగా, మార్గమధ్యలో వెంకటేష్ తలకు తీవ్ర గాయాలతో మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

## 40% రాయితీతో రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని రైతులకు 40 శాతం సబ్సిడీతో త్వరలో వేరుశనగ విత్తన కాయలను అందించనున్నారని అగ్రికల్చరల్ %ూా ూ% రమాదేవి తెలిపారు. తమ తమ గ్రామాల్లో రైతు సేవా కేంద్రానికి వెళ్లి భూమికి సంబంధించిన పాస్ బుక్, ఆధార్ కార్డు తో పాటు తమ దగ్గర ఉన్న చరవాణిని తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఓటిపి వస్తుందని దాని ప్రకారం రైతులకు విత్తన కాయలు పంపిణీ చేస్తామని అన్నారు.ఎకరా భూమి కలిగిన ప్రతి రైతుకు ప్రస్తుతానికి ఒక బస్తా వేరుశనగ విత్తనాలు అందించనున్నారని అదేవిధంగా ఎక్కువ భూమి ఉన్న వారికి రెండు బస్తాలు మాత్రమే ఇవ్వనున్నారని, తీసుకున్న రైతులు పంట సాగు చేయాలని అలా సాగు చేయని వారికి అన్నదాత పథకం వర్తించదని తెలిపారు. జిల్లా అధికారులు ఆదేశాలిస్తే త్వరలో రైతులకు సబ్సిడీ రూపంలో 30 కిలోలు వేరుశనగ నారాయణి రూ 1710, కె 6 రకం బస్తా 1674కు ఇస్తామని అగ్రికల్చరల్ ఏవో రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ బృందం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నందలూరు కన్యకా చెరువు ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు గారు మాట్లాడుతూ కాలుష్య శాతం ప్రతి ఏటా పెరుగుతూనే ఉన్నదని దీనిని నివారించాలంటే మొక్కలు నాటి పర్యావరణహితంగా మలుచుకునేందుకు కృషి చేయాలని పాఠశాలల యందు విద్యార్థులకు మొక్కలు నాటడం ద్వారా వచ్చే ఫలితాలను వాటి ఆవశ్యకత గురించి బోధించడం బాధ్యతగా తీసుకోవాలని తెలియజేశారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, నాటటమే కాకుండా వాటిని పరిరక్షించేందుకు కృషి చేయాలని తద్వారా చల్లదనం మరియు ఆక్సిజన్ స్థాయిలు పెంచుకోవడం తో పాటు హరితవనాల ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం దైనందిన కార్యక్రమంలో భాగంగా చేసుకోవాలని మన్నెం రామమోహన్ ఎస్పై గారు తెలియ



జేశారు. ఈ సందర్భంగా నందలూరు కన్యకా చెరువు అనంతపురమ్మ దేవాలయ ప్రాంగణాల్లో ఉత్సాహంగా మొక్కలు నాటడం జరిగింది. లయన్ కు్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోదపోతుల రాము, శ్యామన బోయిన గురు ప్రసాద్, జంగం శెట్టి హరి, గంధం గంగాధర్, సునీల్ రెడ్డి, తుమ్మల రాజేష్, గుండు సురేష్ పాల్గొన్నారు.

# మొక్కలే మానవాళి మనుగడకు ఆధారం

## - సామాజిక ఆరోగ్య కేంద్రంలో పర్యావరణ దినోత్సవం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మొక్కలే మానవాళి మనుగడకు ఆధారమని వైద్యులు తెలిపారు.సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ పర్యావరణ మరియు వన మహోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు







చేశారు.ఇందులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ భూమి మీద ఉన్న ప్రతి జీవకోటికి ప్రాణాధారం చెట్లు అని,అలాంటిది మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు.మొక్కలను పెంచి పోషించడంతోపాటు చెట్లను సైతం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ ఆరీఫుల్లా,డాక్టర్ వెంకట్రామయ్య,డాక్టర్ హసీనా పర్వీన్,డాక్టర్ దుర్గాదేవి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ అంటే ప్రాణత్యాగానికి ప్రతీక

**పీలేరు మేజర్ న్యూస్:** ప్రపంచ దేశాలలోని ముస్లింలు జరుపుకునే పండుగలలో రంజాన్ మరియు బక్రీద్. రంజాన్ పండుగలో నెల రోజులు పాటు ఉపవాసాలు, దీక్షలు దానధర్మాలు ప్రధానమైనవి. దీనిని ఈద్-ఉల్-ఫితర్ అంటారు. రెండవది బక్రీద్ అంటే పండుగ రోజునా జంతువులను కోసి జరుపుకునే పండుగ దీనిని ఈదుల్ జుహా అంటారు. హజరత్ ఇబ్రహీం భార్య హాజీర ఇద్దరూ దైవభక్తి పరాయణులు వీరికి వృద్ధులైన సంతానం కలగలేదు. ఐదు పూటల నమాజ్ చేసేవారు. 80 సంవత్సరాల వయసులో కుమారుడు జన్మించాడు అతని పేరు ఇస్మాయిల్ కుమారుణ్ణి అతి గారాబంగా పెంచారు. ఇతని కూడా దైవభక్తి ఉన్నవాడు వీరి దైవభక్తిని పరీక్షించుటకు అల్లా హజరత్ ఇబ్రహీం కు కలలో కనబడి మీ కుమారుడు ఇస్మాయిల్ ను నా పేరిట కుర్బాని ఇవ్వమని కోరుతారు. అప్పటికి ఇస్మాయిల్ వయసు 12 సంవత్సరాలుఈ విషయాన్ని తన కుమారుడికి తన భార్యకువీరిద్దరికీ చెబుతాడు. అందుకు సంతోషంగా ప్రాణం త్యాగం చేయడానికిఒప్పుకుంటాడు కుమారుడు ఇస్మాయిల్ అతన్ని ఎడారి ప్రాంతంలో మండుటెండలో మక్కాకు సుదూర ప్రాంతానికి తీసుకొని వెళుతుంటారు. వీరి ప్రయత్నాన్ని భగ్నం చేయుటకు సైతాన్ అడుగడుగునా అడ్డుపడతాడు. వీటన్నింటినీ అధిగమించి ప్రయాణం సాగిస్తూ ఉంటారు. మీ కుమారుడ్ని ఇవ్వద్దు దేవుని మార్గంలో ప్రాణత్యాగం చేయవద్దు అని పలుమార్లు హజ్రత్ ఇబ్రహీం యొక్క ఆలోచనలను పక్క దావ పట్టిస్తూ ఉంటాడు అయినా కూడా వీటిని లెక్కచేయకుండా హజరత్ ఇబ్రహీం అనుకుని సాధించడానికి ముందుకు అడుగులు వేస్తుంటారు. అల్లాపై భారం వేసి ఇబ్రహీం సైతాన్ కు శపించి రాయిగా మారు గాక అని శపిస్తాడు. వెంటనే కింద ఉన్న రాయిని తీసుకుని సైతాన్ పై విసిరి వేస్తాడు. వెంటనే సైతాన్ రాయిగా మారుతాడు. ఎండలో ఎడారి ప్రాంతంలో మండుటెండల్ల నడవడంతో ఇస్మాయిల్ కునీటి దాహం ఎక్కువ అయ్యింది. ఇస్మాయిల్ తన తండ్రి అయిన హజరత్ ఇబ్రహీం కు తన నీటి దాహార్తిని తీర్చమని వేడుకుంటాడు. వెంటనే హజరత్ ఇబ్రహీం తన కుమారుడి దాహం తీర్చమని అల్లాను ప్రార్థించడంతో వారు ఉన్న పక్కలోనే బుగ్గలాంటి నీరు పొంగిపొరిలాయి ఈ నీటిని జంజం అని పిలిచారు. ఈ నీరు ఎక్కువగా ప్రవహించడంతో జంజం అక్కడే నిలిచిపో అని అంటారు ఇబ్రహీం, కొద్ది దూరం వెళ్ళాక ఇస్మాయిల్ ను పడుకోమని అంటారు. అతను ఆ ఎడారిలో పనుకోగానే తనతో తెచ్చుకున్న పదునైన కత్తిని ఆయత్తు చదివి తన కంఠంపై పదునైన కత్తితో కోస్తాడు.

అయితే ఇస్మాయిల్ గొంతు తెగలేదు. అంతలోనే అల్లా ప్రత్యక్షమై భక్తులారా మీ భక్తికి మెచ్చాను. మీ కుమారునికి బదులు ఏదైనా జంతువును బలి ఇవ్వమని చెప్పి అదృశ్యం అవుతాడు అల్లా. అతని కుమారుడికి బదులు మేకపోతును కోస్తాడు అల్లా అదృశ్యం కాకముందు నీవు జంతువును పోసినప్పుడు మూడు భాగాలు చేసి ఒక భాగం నీకు ఒక భాగం బంధువులకు, మరొక భాగం పేదవారికి ఇవ్వమని చెప్పి అదృష్టమవుతాడు.ఇబ్రహీం అయితే కత్తికి ఆయత్ బలం ఎక్కువగా ఉండటంతో దానిని సముద్రంలోకి పారవేస్తాడు. ఆ కత్తి చేప గొంతు కోయడంతో ఆయత్ బలం పూర్తిగా తగ్గిపోతుంది. అందుకే చేపలు గొంతును ముస్లింలు కోయరు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా రాజంపేట శివారులోని నగరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో.. అత్యంత వేడుకగా ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వన మహోత్సవం జిల్లా స్థాయి వేడుకలు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమర్నాథరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు నైదియాదేవి, మేఘస్వరూప్, డీఎఫ్ఓ ఆర్. జగన్నాథ్ సింగ్, రాజంపేట ఏఎస్పి మనోజ్ రామనాథ్ హెగ్డే, సబ్ డిఎఫ్ఓలు జి సుబ్బరాజు, ఎస్.శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొని వారి వారి పేర్లతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ వన మహోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట నగరవణంలో అత్యంత వేడుకగా జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు జిల్లా వ్యాప్తంగా 4.36 లక్షల మొక్కలు నాటడం జరుగుతోంది. వచ్చే వన మహోత్సవం నాటికి 21 లక్షల మొక్కలకు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలోని మొత్తం భూభాగంలో 50 శాతం పచ్చదనంతో నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశం, ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పచ్చదనం పెంపు కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్య రహితాన్ని నివారించడం ప్రధాన ధ్యేయంగా చేస్తున్న కృషిలో భాగంగా జిల్లాలో పర్యావరణ, వాయు కాలుష్యం నివారణకు విరివిగా మొక్కలు నాటడం జరుగుతోంది. మనకు రుతుపవనాలు ముందుగానే వచ్చాయి. వర్షాలు పడ్డాయి కాబట్టి మొక్కలు బాగా పెరిగేందుకు అవకాశం ఏర్పడింది. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. జిల్లాలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని రక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాజంపేట నగర ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో వెన్నుపోటు దినం దిగ్విజయం

3వ వార్డు వైసీపీ నాయకుడు నూరుల్లా హర్షం





**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** వైఎస్సార్సీపి రాష్ట్ర అధిష్టానం పిలుపుమేరకు మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిర్వహించిన వెన్నుపోటు దినం సూపర్ సక్సెస్ కావడం హర్షణీయమని 3వ వార్డు వైసీపీ నాయకుడు నూరుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూచిత్తూర్‌బస్టాండ్‌కూడలి నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దవరకుజరిగిన భారీ ర్యాలీకి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల ముఖ్యఅతిథిగాహాజరుకాగా,నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారన్నారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలన పూర్తయినప్పటికీ హామీలు అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసంపై వైసిపి ప్రముఖులు క్లుప్తంగా వివరించారన్నారు. మాజీముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డిపాలనకు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు తేడాను ప్రజలు ఏడాదిలోనేగమనించారన్నారు. సూపర్‌సిక్స్‌పథకాలు అమలు చేయకుండామోసం చేస్తున్న కూటమి సర్కారుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,రాబోవు రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈర్యాలీకిమూడోవార్డునుండి స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేశారని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. యువ నాయకులు పవన్ తేజ,రాజేష్,నాగమణి పాల్గొన్నారు.

# సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**రాయచోటి రూరల్, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడుప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రాముఖ్యతపై ఎన్ ఎస్ ఎస్ విభాగపు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సంవ త్సరం పర్యావరణ దినోత్సవ థీమ్ – " ప్లాస్టిక్ నిషేధిద్దాం " నేపథ్యంలో ప్లాస్టిక్ రహిత పర్యావరణ నిర్మాణంపై అవగాహన పెంచే దిశగా పలు సూచనలు చేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని స్వచ్ఛందంగా, సామూ హికంగా కళాశాలలోనూ, గృహాలలోను బహిష్కరించాలని, నీరు, విద్యుత్తు వృధాను అరికట్టాలని, చెట్ల పెంపకాలను ప్రోత్సహించాలని, విద్యా ర్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనేది నేటి తరానికి మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకూ మన బాధ్యత. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానికి నీరందించడం ద్వారా ప్రకృతికి కృతజ్ఞత తెలిపినవారవుతాం అని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా కాకుండా, మన జీవనశైలిలో భాగమవ్వాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు అవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. బాలాజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కే. రెడ్డయ్య వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం




మొక్కలు నాటుతున్న వి ఎస్ ఎస్ ప్రెసిడెంట్ రామ్మోహన్

**వీరబల్లి మేజర్న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని డి. రాచపల్లి పంచాయతీ పెద్దమాదిగపల్లి అంగన్వాడి సెంటర్ ముందర వన సంరక్షణ సమితి వి ఎస్ ప్రెసిడెంట్ పెద్దివిటి రామ్మోహన్, వైస్ ప్రెసిడెంట్ వీరనాగమ్మ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తి మడుగు బీటు రాయచోటి రేంజ్ ఆధ్వర్యంలో మొక్కలు తెచ్చి ప్రజలకు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ భూ మండలాన్ని ప్లాస్టిక్ భూతం కమ్మేస్తోంది. ప్లాస్టిక్ను నిరోధించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగులమ్మ, ఫారెస్ట్ సిబ్బంది, అంగన్వాడి టీచర్ సరస్వతమ్మ, ఆయా సుమతి, ప్రజలు.జి భరణి కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, విజయమ్మ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు ప్రొడక్షన్ వాచెర్స్ రమణ, శీను, రెడ్డయ్య,శ్రీనివాసులు, జయ రామ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# శ్రీ శిరిడి సాయి జూనియర్ కళాశాల విద్యార్థినికి ప్రతిభ అవార్డుకు ఎంపిక



**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ప్రతిభ అవార్డులలో రైల్వే కోడూరు పట్టణంలోని శిరిడి సాయి జూనియర్ కళాశాల విద్యార్థిని బండి మీనా కుమారి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెంగల్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ప్రస్తుత సంవత్సరముకు గాను ఈ కళాశాలకు చెందిన మీనా కుమారి 931 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో ఈ విద్యార్థిని ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మీనా కుమారి విద్యార్థిని ని కళాశాల బృందం వెంకటరత్నం, రవికుమార్ రాజు, కోటేశ్వరరావు, రెడ్డియ్య నాయుడు, అధ్యాపక బృందం మీనా కుమారిని అభినందించారు.

# డయాబెటీస్‌కు నేరేడు పండ్లు ప్రసాదించిన ఔషధం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వేగవంతంగా జీవితంలో డయాబెటిస్ వంటి వ్యాధులు విపరీతంగా ప్రజలకు విస్తరిస్తున్నాయి. అయితే సుగర్ నియం త్రణకు సహాయ పడే నేరేడు పండ్లు అం దరికీ అందుబాటులో ఉన్నాయి. ఈ పండ్లు ద్వారా మధుమేహం నియంత్రించడానికి చాలా ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పండ్లలో పుష్కలంగా పోషక విలువలను కలిగి ఉండడంతో నిపుణులు దీన్ని మితంగా తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. అలాగే ఈ సాగు విలువ ఆధారిత ఉత్పత్తులుద్వారా వెలుగులోకి వచ్చాయి. అందువల్ల నేరేడు పండ్లును నిపుణులు ప్రజలు ఉప యోగించుకోవాలని సూచించారు.

# ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ – మిగులు సీట్ల భర్తీకొరకుఆన్లైన్ దరఖాస్తులు కోరడమైనది. ఆదర్శ పాఠశాలలో చేరగలిగిన "విద్యార్థులు వివరాలకు పాఠశాలలో సంప్రదించి అవసరమైన సర్టిఫికెట్స్ సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు తేదీలు 05/06/2025 నుండి 20/06/2025 వరకు ఆన్లైన్ దరకాస్తుల స్వీకరణ 10/06/225 నుండి 20/06/2025 వరకు. ప్రవేశ పరీక్ష తేదీ : 24/06/2025. ఇతర వివరాల కొరకు పాఠశాలలో సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కవిత తెలిపారు.

# విరివిగా మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడుదాం

– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బెంగళూరు రోడ్డు నందు గల జిఆర్టి ఉన్నత పాఠశాలలో గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ మానవుడు జీవించాలన్నా,మనుగడ సాధించాలన్న మన చుట్టూ సహజ సిద్ధమైన వాతావరణం పర్యావరణం ఉండాలి. భూమి, గాలి,నీరు ఉన్న చోట మొక్కలు,చెట్లు,జంతువులు ఉంటేనే దానిని సహజ సిద్ధమైన పర్యావరణం.ప్రకృతి నియమాల ప్రకారం అనేక జీవజాతులు ప్రకృతిలో నివసిస్తాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు చాలా కీలకమైనవని,ప్రకృతిలో సహజంగా పెరిగిన ఎన్నో చెట్లను మనిషి తన అవసరాల కోసం తొలగిస్తున్నారన్నారు.అందువలన మనిషి మరలా అటువంటి చెట్లు తయారు కావాలంటే కొన్ని సంవత్సరాల కాలం పడుతుంది.తొలగిస్తున్న చెట్లు,ఒక్కరోజులో పెరిగినవి కావు.ఏళ్ల నాటి నుండి మొక్కలుగా పెరిగి,చెట్లుగా ఎదిగి పెద్దపెద్ద వృక్షాలుగా మారినటువంటివని,అటువంటి చెట్లు తొలగించే సమయానికి ఒక చెట్టుకు కనీసం పది మొక్కలు నాటి,వాటిని పెంచే ప్రయత్నం చేస్తే అటువంటి చెట్లు భవిష్యత్తులో మానవ మనుగడకు అవసరమైనన్ని తయారుకాగలవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కో-ఆర్డినేటర్ జగన్ మోహన్, ప్రధానో పాధ్యాయురాలుతేజశ్రీ, ఉపాధ్యాయులు కవిత,రమామణి, సుప్రజా, తులసి, యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ సతీష్,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు రాజేష్, మధు, కిరణ్,చైతు,సాంబ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి విధులను బహిష్కరించి నివరధిక సమ్మె

– మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని మునిసిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై గత 28 రోజులగా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అనేక నిరసన కార్యక్రమాల ద్వారా అధికారులకు తెలుపుతూ విధులను నిర్వర్తిస్తున్నామన్నారు.అయితే రాష్ట్ర కమిటి ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమైనందున తమ సమస్యల రాష్ట్ర కమిటీ (జె.ఏ.సి) పిలుపు మేరకు రాష్ట్రములోని అన్ని మునిసిపాలిటిలు కార్పోరేషన్లు,పంచాయతీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు విధులను బహిష్కరిస్తూ నివరధిక సమ్మెలో పాల్గొనడం జరుగుతోందన్నారు.ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల గత 15 సంవత్సరాల సర్వీసు ఉన్న వారిని రెగ్యులరైజ్ చేయాలని,సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని,సర్వీసు విద్యార్హతను బట్టి స్కిల్డ్,సెమీ స్కిల్డ్,అన్ స్కిల్డ్ వారీగా వేతనాలను చెల్లించాలన్నారు.కార్మికుల పని సమయాన్ని 8 గంటలకే పరిమితం చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలన్నారు.55 ఆదివారాలు,పండుగ సెలవులు,72 ప్రభుత్వ సెలవు దినాలకు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.హెచ్.ఆర్.పాలసీని తమకు వర్తింప చేయాలని,ఆప్కాస్ నందు నాన్ పి.హెచ్ కార్మికులను తొలగించి ఇంజనీరింగ్ కార్మికులుగా నమోదు చేయాలని,ఉద్యోగ కాలపరిమితిని 60 ఏళ్ళ నుండి 62 ఏళ్లకు పొడిగించాలన్నారు.విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 10లక్షల రూపాయిలు,అంగ వైకల్యము సంబంవించిన వారికి రూ.5 లక్షల చెల్లిస్తూ,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కమీషనర్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు.

## వెలుగు సంస్థలో మార్పూరి కౌశల్య పుట్టినరోజు వేడుకలు

– చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత మార్పూరి శశిధర్ రావు తల్లి యం.కౌశల్య 82వ జన్మదిన వేడుకలను వృద్ధులు, సిబ్బంది,పిల్లలు సమక్షంలో ఘనంగా జరుపు కున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వెలుగు వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావుకి మొమెంటోను అందజేశారు. అనంతరం మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్,నేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు పాఠశాలఆవరణంలోఉదయ మోహన్ రెడ్డి,మార్పూరి శశిధర్ రావులు మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యం.కౌశల్య కుమార్తె ఉమాదేవి, అల్లుడు వెంకటేష్ బాబు,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనాకుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ స్వీటీ,చిన్నారులు,వృద్దులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శబరి ఆశ్రమంలో చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ

– యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ వెల్లడి





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మిండిగల్లు లక్ష్మణ్,శ్రావణిల కుమారుడు దేవాన్ష్ రాజు పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం బెంగుళూరు నగరం లోని శబరి ఆశ్రమంలో ఉన్న 100 మంది వృద్ధులు, చిన్నపిల్లలకు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అన్నదానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు.ప్రతి ఒక్కరూ పుట్టినరోజు ఇతర శుభకార్యాలను నిరాడంబరంగా జరుపుకొని అందుకు వెచ్చించే ఖర్చు ను సేవా కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్,రాజారెడ్డి,శ్రీనివాసులు,ఆదర్శ్,అనిల్,మధు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్టమండలం రాచగుడీపల్లి యూనిట్ సాలాబాదుపంచాయతీలోప్రకృతి వ్యవసాయ సిబ్బందికెఏపికార్యాచరణప్రణాళికలో బాగంగాదండోరా,ర్యాలీచెస్తు ప్రకృతి వ్యవసాయ నినాదాలు చేప్పుతురైతులుకు అవగాహనకల్పిం చడం జరిగిందిఅనంతరం రైతు సేవా కేంద్రంలోమీటింగ్ ఏర్పాటుచేసి అవగా హన కల్పించడం తరువాతప్రకృతి వ్యవసాయ చేస్తున్నరైతులకుసన్మానంచేయడము జరిగినది.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

– రూరల్ సిఐ రమణ



**నందలూరు మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి అని రాజంపేట రూరల్ సిఐ బి. వి.రమణ అన్నారు. హిందూ ముస్లిం లు ఐక్యమత్యంగా కలిసిమెలిసి పండుగలు నిర్వహించు కోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిఐమండలంలోనిఅన్ని మతాల నాయ కులను , ప్రజలతో పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలు ఎవరికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా తమకు సంభంచిన పండుగలు జరుపుకోవాలి అని తెలియజేశారు. అలాగే రాబోవు బక్రీద్ పండుగ సందర్భంగా జంతులను బలి ఇచ్చి ఆనవాయితీ ఉంది కనుక అవులను, ఒంటెలను , ఎద్దులను బలి ఇవ్వరాదని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీకు సూచనలు జారీ చేస్తున్నామని ఆయన చెప్పారు. కులమతాల అతీతంగా జరుపుకు సామరస్య వాతావరణంలో కలిసిమెలసి ఉండాలని నాయకులకు, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి, ఎ ఎస్ ఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్, చెన్నయ్య, , కానిస్టేబుల్ లు మహేష్, దిలీప్, ఉపేంద్ర , మెరి , నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

మండల విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మండల విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని దానివల్ల సకాలంలో వర్షపాతం నమోదవుతుందని, అలాగే మొక్కల పెంపకం ద్వారా స్వచ్ఛమైన గాలిని మనం పీల్చుకోవచ్చునితెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ శివ, సూరి రెడ్డి,జూనియర్ లైన్మెన్ అజార్, ఆపరేటర్‌కిరణ్,ఫీల్‌అసిస్టెంట్ సాయి, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఏడి త్యాగరాజు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని రైతు మార్కెట్ యార్డు, వెలుగు కార్యాలయం ఆవరణలో అన్నమయ్య జిల్లా వాణిజ్య వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ అధికారి త్యాగరాజు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి స్థలం పరిశీలించారు. రైతులకు అనుకూలంగా రైతు బజార్ ఏర్పాటు చేయడానికి 26లక్షలు ఎస్టిమేషన్ వేసామని పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, పలు రకాల పంటలు పండించే రైతులకు మరే ఇతర వ్యాపారాలకు కూడా అనుమతులు కల్పిస్తూ రైతులకు అండగా నిలవాలని అన్నారు.పీలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో సంప్రదించి టమోటా మార్కెట్ కు మళ్ళీ పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని వారన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రహంతుల్లా, వనిత, అనురాధ, ఖాదర్, సురేష్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శారీరక మానసిక పరమైన సమన్వయాన్ని సాధించడమే యోగ ప్రధాన లక్ష్యం..



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఉరుకుల పరుగుల జీవితంలో మనిషికి ప్రశాంతత లేకుండా పోతుందని శారీరక, మానసిక పరమైన సమన్వయాన్ని సాధించడమే యోగా ప్రధాన లక్ష్యమని, షి దివ్య యోగ విద్యాలయం నిర్వాహకులు ,యోగ థెరపిస్టు డా పి.వీ.ఎస్ లక్ష్మీ అన్నారు. గురువారం ఉదయం యోగాంధ్ర లో భాగంగా పీలేరు పంచాయతీ కార్యాలయంలో ఈవో గురు మోహన్ సారథ్యంలో ఎంపీడీవో శివశంకర్‌తో పాటు కార్యాలయం సిబ్బంది యోగాసనాలు, ప్రాణాయామం ధ్యానము సాధన చేశారు.ఈ సందర్భంగా డాలక్ష్మీ మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత, విశ్రాంతి, మానసిక ఆరోగ్యం మెరుగయ్యేఎన్నోప్రయోజనాలు పొందవచ్చునని,యోగాఆసనాలు చేస్తే స్థిరంగా ఉండటం శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగు పడుతూ ఏకాగ్రత పెరుగుతుందని, 8 ఏళ్ల యువకుల నుండి 80 ఏళ్ల వృద్ధుల వరకు యోగా సనాలు చేయవచ్చుననిదాంతోవిద్యార్థులకు జ్ఞాపకశక్తి తో పాటు మెదడు చురుగ్గా పనిచేస్తుందని అన్నారు.యోగాలో ఉన్న ఆసనాలు ఎలా చేయాలో అవగాహన ఉంటే యోగాను ఎవరైనా ఎక్కడైనా సాధన చేయవచ్చునని, ప్రపంచ దేశాలకు భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటని ఆమె అన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యం

– పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఆ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా గురువారం పోర్డ్ సంస్థ,క్రై సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని రెండు రోజులుపాటు మదనపల్లిలో పది కాలనీలు,పెద్దమండ్యం మండలంలోని సుమారు 10 పంచాయతీలలో నిర్వహిస్తు న్నట్లు సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ తెలిపారు.ఇందులో భాగంగా టిఎస్ఆర్ కాలనీ ,బుగ్గకా లువ, బసినికొండకాలనీలలోబాలల సంఘం పిల్లలచే, చెట్ల పెంపకం యొక్క అవశ్యకత,వాటి పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం తోపాటుబాలలసంఘంసభ్యులకు అవగాహన కల్పించారు.అలాగే పంటలు, మార్కెటింగ్ విషయాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.బాలలు ఇదివరలో నాటిన చెట్లు వాటివలన పొందిన అను భవాలను వివరించారు.ఈకార్యక్రమంలోనేతాజీబాలల సంఘం,గాంధీజీ బాలల సంఘం, పిల్లలు ,పోర్డ్ సిబ్బందినరసింహ,జయలక్ష్మి, స్వర్ణ,జలజ, అల్తాఫ్ కమ్యూనిటీ ప్రజలు పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,నిస్సార్ అహ్మద్

– నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల మల్లికార్జున ఆత్మీయ ఆహ్వానం మేరకు ఆయన సోదరి నిరూప వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా చంద్రగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు.బుధవారం రాత్రి కనుమలో గంగమ్మ గుడి సమీపంలోని, మొలకలదిన్నె క్రాస్ వద్ద గల బిడిఎస్ కల్యాణ మండపంలో గోవర్ధన్ మనోజ్,నిరూపల వివాహ వేడుకల ఘనంగా జరిగింది. ముం దుగా ఆవుల మల్లికార్జున, ఆవుల రమణమ్మ,ఆవుల బాలులు అతిథులకు అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా నూతన వధూవరులనుచెవిరెడ్డిమోహిత్‌రెడ్డి,నిస్సార్‌అహమ్మదులు ఆశీర్వదించారు. అదేవిధంగా ఈ వివాహ వేడుకకు హాజరైన వైసిపి నాయకులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.వారి శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనికొనియాడారు. 2029లో వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన తాండాలకు మహర్దశ తీసుకొస్తామని వారు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలోవైసిపీనాయకులు రామకృష్ణ, నరసింహులు, ఈశ్వర్ నాయక్,మహేష్,మల్లికార్జున రెడ్డి,గయాజ్, అభినయ్,ఖిజార్ ఖాన్ పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి



– ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి పిలుపు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు మదనపల్లె బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణంలో పలు రకాల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మొక్కల నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించవచ్చునన్నారు.విద్యార్థులు చిన్నవయసు నుంచే పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే సతీష్ బాబు,డీన్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్ భాస్కర్,హూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి,బ్యాంక్ మేనేజర్ మహేంద్ర,అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి,సిబ్బంది,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కల ద్వారానే పర్యావరణాన్ని రక్షించాలి

**నందలూరు మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో రాధాకృష్ణ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగిరెడ్డిపల్లెలోమొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపెద్దతేడాలేకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మానవాళి మను గడలో భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపా డాలని ప్లాస్టిక్రహిత దేశంగా మనమందరం పాలుపంచుకోవాలని



పిలుపునిచ్చారు. చిన్న తనం నుండి మొక్కలు నాటే అల వాటును పిల్లల్లో తీసుకురావాలని ఇందుకు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు తమవంతుకృషిచేయాలి అన్నారు. అనంతరం సచివాలయాన్నితనిఖీచేశారు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సేవలు వారికి అందేలా చూడాలన్నారు.యోగపైప్రజల్లోఅవగాహన కల్పించాలనిసిబ్బందికితెలియజేశారు. ఈకార్యక్రమంలోనాగిరెడ్డిపల్లిమేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిసురేష్. సచివాలయం టు కార్యదర్శి రమణ సచివాలయం సిబ్బంది ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్ ఓలు అలాగే గ్రామస్తులు తుమ్మాది శివకుమార్ పాల్గొన్నారు.

# చెట్లు నాటడం – పర్యావరణం కాపాడుదాం




**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు గ్రామ సర్పంచ్ సుభాషిణి రాముఆధ్వర్యంలోప్రపంచపర్యావరణ దినోత్సవంవన మహోత్సవం-2025 పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నందలూరు, గ్రామపంచాయతీ లో గల బాబా సాయి నగర్ నందు చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ ఎద్దుల సుబ్బారాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం అని ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం. ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగ పరుస్తానని, ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని.పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి ముందుకు పోవాలన్నారు. ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తూ, ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలకాలని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ , ఒక్కసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వామి కావాలని అన్నారు. జీవన క్షయం చెందే ప్రత్యామ్నాయ వస్తువులు గురించి అవగాహన పెంచుతానని,అడవులనునరకనని–నరకనివ్వనని.విరివిగా మొక్కలు నాటుతానని...మనఊరూరా,వాడవాడఇంటా బయటా, అన్ని చోటల మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి స్వచ్ఛ హరితాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు. పర్యావరణాన్ని కాపాడుదా అని తెలిపారు ఈ కార్యక్రమంలో నందలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంగంశెట్టిసుబ్బయ్య,మాజీమండలవైస్ ప్రెసిడెంట్ పల్లె సుబ్రహ్మణ్యం, నందలూరు మాజీ ఎంపీటీసీ రాము, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి...వైసీపీ చేసింది శున్యం



దాసరిపల్లి జయచంద్రారెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం గురువారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిన్నటి రోజున వెన్నుపోటు దినం అనే పేరుతో వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి తిరుపతి నుండి పుంగనూరు నుంచి గంజాయి బ్యాచ్ ని తీసుకుని వచ్చి వారికి బీరు బిర్యానీలు పెట్టి నానా హంగామా సృష్టించి ములకలచెరువు కూడలిలో సంవత్సరం తర్వాత మీడియా ముందు నిల్చుని అసత్యాలు ప్రగల్బాలు పలకడం విడ్డూరంగా ఉందని తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆక్షేపించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో వలస పక్షిగా అడుగు పెట్టి ఇక్కడ ఉన్న అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులకు వెన్నుపోటు పొడిచి వారి రాజకీయ జీవితాన్ని సర్వనాశనం చేసి రాష్ట్రం వదిలి హైదరాబాద్ కు పోయేలా చేసిన దుర్మార్గుడు ద్వారకనాథ్ రెడ్డి.అక్షర జ్ఞానం లేని అయన నియోజకవర్గం సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతాడు. అసలు తనకి బుద్ధుందా కనీసం జ్ఞానం అయిన ఉందా లేదు ఎందుకు ఉంటుంది ఏడవ తరగతి వరకే చదివిన వ్యక్తి ఇతనికి లోకజ్ఞానం వాస్తవాలు ఏమీ తెలియవు. ప్రాపంచిక జ్ఞానం అసలే తెలదు అంకెలు తెలవదు సంఖ్యలు తెలవు దోపిడీ ఎలా చేయాలో ఆరితేరిన వాడు అది మాత్రమే తెలుసు ముదివేడు ప్రాజెక్టు గురించి నోటికి వచ్చినట్లు ఆరు టీఎంసీలు నీళు మూడు మండలాలకు సస్యశ్యామలము అని మాట్లాడుతావు.మిస్టర్ ద్వారకనాథ్ రెడ్డి నువ్వు చదువుకోలేదు నీకు అసలు తంబళ్లపల్లి నియోజకవర్గం గురించి ఏమీ తెలియదు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ గడ్డపై పుట్టిన నన్ను విద్యావంతుడుగా ఉన్న నన్ను ప్రజాసేవ చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా అవకాశం కల్పించారు. ఇక్కడ నిజమైన అభివృద్ధి ఏమిటో నేను చేసి చూపెడుతున్నా. వైసీపీ ప్రభుత్వంలో మీరు చేసిన అభివృద్ధి కూడా అందరికీ తెలుసు. ప్రధానమైన రహదారుల రోడ్లు ఏవి నిర్మాణం చేపట్టకుండా మీకు కంకర దోపిడీకి ఇసుక దోపిడీకి అనువుగా ఉన్న వాటిని ఎంచుకొని వాటిని కూడా మీ పి ఎల్ ఆర్ కంపెనీ వేసి మా ప్రాంతంలో ఉన్న మిషనరీలకు గాని కూలీలకు గాని జెసిబిలకు గాని ట్రాక్టర్లకు గాని ఎవ్వరికీ పని కల్పించకుండా మీ ఊరి నుంచినే వచ్చి పనులు చేసుకుని దోపిడీ చేసుకుని వేల కోట్లు సంపాదించారు. ఇదేనా మీరు చేసిన అభివృద్ధి. హంద్రీనీవా గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతావు నీకు అసలు సబ్జెక్టు తెలుసునా తెలియకపోతే నా దగ్గర తెలుసుకో లేదా మీ ఇంటిలో నామాదిరి చదువుకున్న వాళ్ళు ఉన్నారు వాళ్ళ దగ్గర తెలుసుకో అంతేగాని ఏందంటే అది మాట్లాడితే ప్రజలు హర్షించరు. వాస్తవంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి మానస పుత్రిక హంద్రీ-నీవా. ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసి అనుభవజ్ఞులు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నిష్ణాతులైన ఇంజనీర్లచే అనేకసార్లు సర్వే చేయించి కాలువ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది కానీ మీ వైసీపీ హయాంలో ఓ కన్స్ట్రక్షన్ కంపెనీ 1900 కోట్లకు పనులు దక్కించుకొని పిడికెడు మట్టి కూడా ఎత్తలేదు అదే పనిని రైతాంగం పై మక్కువ ఉన్న మా నాయకుడు చంద్రబాబు నాయుడు 450 కోట్ల రూపాయల వ్యయంతో కాలువ లైనింగ్ పనులను చేసి చూపెడుతున్నాడు ఇప్పటికే సగానికి పైగా పనులు కంప్లీట్ అయినాయి జూలైలో రైతులకు నీరు ఇస్తామని మాటిచ్చారు ఇస్తాం కూడా తంబళ్లపల్లె నియోజకవర్గం లో హంద్రీనీవా కాలువ ద్వారా తీసుకోమా అన్ని చెరువు నింపే కార్యక్రమం కూడా చేస్తాం అది మాకున్న విజన్. మీ నాయకునికి విజన్ లేదు నీకు విజ్ఞత లేదు. నువ్వు మాట్లాడేమాటలుచాలాహాస్యాస్పదంగాఉన్నాయి. నియోజకవర్గంలో మీ పార్టీ అధికారంలో నువ్వు ఎమ్మెల్యేగా ఎంత భూ దోపిడీకి పాల్పడిన వందల ఎకరాల భూమిని కబ్జా చేసి అక్రమార్జన్ చేసినవ్ అలాగే చోళ రాజుల కాలంలో ప్రతిష్టించిన పవిత్ర పుణ్యక్షేత్రం మల్లయ్య స్వామి విగ్రహాన్ని కూడా మీరు మాయం చేసినారనే విషయం నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు చెబుతున్నారు. సహజ వనరులను దోపిడీలో భాగంగా పాపాగ్ని నదిలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 550 కోట్ల రూపాయల ఇసుకను నియోజకవర్గంలోని మిగతా ప్రాంతాలలో చాలాచోట్ల దోపిడీ చేసి బెంగుళూరు మైసూరు ఇతర ప్రాంతాలకు అక్రమంగాఅమ్ముకొని సుమారు 1000 కోట్ల రూపాయల సొమ్మును దోపిడీ చేశారు మీరు, మీ పిఎల్ఆర్ కంపెనీ. ఇంతకంటే దారుణాలు ఏవైనా ఉన్నాయా మీ ఇసుక లారీల కింద అనేకమంది ప్రాణాలను కోల్పోయిన కూడా కేసులు లేవు మీ. దుర్మార్గాలు ఆ మాదిరి నడిచాయి.నీవు మా కూటమి ప్రభుత్వాన్ని ఇక్కడ మా నాయకత్వాన్ని విమర్శించే అర్హత ఉందా నీకు నీవు ఒక దొంగ ఎమ్మెల్యే ఇక్కడ ఉన్న మా పార్టీ ద్వారా గెలిచి ఆర్థికంగా ఎదిగి నీ ప్రలోభాలకు డబ్బుకు లొంగి వారికి గతంలోమీరు చేసిన మోసాన్ని కూడా మరచి సహకరించి నీవు దొంగ ఓట్లు వేసుకునేందుకు సహకరించిన ఆ మాజీ ఎమ్మెల్యేలు వల్ల కొంతమంది టిడిపి పేరు చెప్పుకొని నీకు అమ్ముడు పోయిన వారి వల్ల నీవు పేరుకు గెలిచినావు. అంతేగాని నిజంగా గెలిచింది నేను (జేసీఆర్) మైండ్ ఇట్ ద్వారకనాథ్ రెడ్డి ఇది గుర్తుంచుకో నిన్ను అప్పటినుంచి కూడా నియోజకవర్గంలో ప్రజలు తిరగనివ్వలేదు ఇప్పుడు కూడా తిరగనివ్వరు మీరు గతంలో చేసిన అన్యాయాలు అక్రమాలు భూకబ్జాలు దోపిడీలు అధికార బలంతో చేయని ఆకృత్యాలు లేవు. వీటికి అన్నిటికి ఫలితం కూడా అనుభవిస్తావు. కేవలం నిన్నటి రోజున రాష్ట్ర పార్టీ అనుమతితో నియోజకవర్గంలో అడుగుపెట్టి అవాకులు చవాకులు అబద్ధాలు అసత్యాలు మాట్లాడి పోయినవ్ ఇంతకు నీవు ఎప్పుడు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండింది లేదు బయట నుంచి వ్యూహాలతో నడిపి అక్రమాలు అరాచకాలు చేసి కోట్లాది రూపాయల సంపాదించుకున్నావు ఇంకా మీ ఆటలు సాగవు . నీకు బయట ప్రపంచం గురించి కూడా తెలియదు నీవు కేవలం తిరుపతి చదువు వరకు తిరుగుతూ చిల్లర పనులు చేసుకుంటూ ఉన్నావు నీకు అన్నీ చిల్లర బుద్ధిలే . ఈరోజు మా కూటమి ప్రభుత్వం చెప్పిన అన్ని సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు సకాలంలో అందజేసేందుకు కొత్త నిశ్చయంతో ఉన్నాడు మీ మాదిరి గతంలో టిడిపి కార్యకర్తలకు హౌసింగ్ లో రానికోకుండాపెన్షన్లుపెన్షన్లు ఇతర పథకాలు అడ్డుకోలేదు ఇప్పుడు నియోజకవర్గంలో 7500 పైసలకు ఇళ్లకు ఇప్పుడు అనుమతి లభించింది ఇంకనూ చదువుకునే వాళ్ళకి బయట ప్రాంతాలకు పోయి చదువుకోవాల్సిన పరిస్థితి ఉంటే ఈ పరిస్థితిని గౌరవ విద్యాశాఖ మాత్యులు మానాయకుడులోకేష్‌బాబు దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ములకలచెరువు కురబలకోటవద్ద పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు అనుమతి లభించింది. అలాగేనియోజకవర్గంలో పారిశ్రామిక క్యాలెండర్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది నేను ఈ నియోజకవర్గంలో పుట్టిన బిడ్డగా ప్రజలకు అండగా ఉంటాను మీ దుర్మార్గాలను సాగనివ్వను ఎప్పటికప్పుడు అండగడతాను మీ పి ఎల్ ఆర్ కంపెనీ దుర్మార్గాల నుంచి మా నియోజకవర్గాన్ని మేమే కాపాడుకుంటాం నీ ఆటలు సాగనివ్వం ఖబర్దార్ ఇది గుర్తించుకో ద్వారకనాథ్ రెడ్డి అని గట్టిగా హెచ్చరించిన తంబళ్లపల్లి ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త మల్లికార్జున నాయుడు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా,సంతోషంగా ఉన్నారు

– ఏపీ ప్రజల చారిత్రాత్మక తీర్పుకు ఏడాది పూర్తి – ల్యాండ్,శ్యాండ్,వైన్,రెడ్ శాండిల్ మాఫియాకు విముక్తి లభించిన రోజు – మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చి నేటికి ఏడాది పూర్తయిందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు. గురువారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ల్యాండ్,శ్యాండ్,వైన్,శాండిల్ కు విముక్తి దినమని,ప్రజల ఆస్తులకు హక్కులు కల్పించిన దినమని పేర్కొన్నారు.అంతే కాకుండా ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన దినమన్నారు.వెన్నుపోటు పొడవడం వైఎస ఆర్సిపికే సొంతమని హితవు పలికారు.గత వైసిపి అరాచకాలు,కూటమి ప్రభుత్వ అభివృద్ధిపై మాట్లాడాలంటే వేదిక చెప్పండని సవాల్ విసిరారు.వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలకు వెన్నుపోటు పొడిచి లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. అవినీతిపరుల అందరి చరిత్ర ప్రభుత్వం వద్ద ఉందన్నారు.సమాజానికి పట్టిన చీడపురుగులు వైసిపి నాయకులని,మాట్లాడే అర్హత కూడా వారికి లేదన్నారు. మదనపల్లె – చిత్తూరు మార్గంలో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసిన చరిత్ర వారికే దక్కిందన్నారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు తూట్లు పొడిచినిధులనుపక్కదారిపట్టించలేదా అని నిలదీశారు. అంతే కాకుండా వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం చేయలేదా అనిప్రశ్నించారు.ప్రజాసమస్యల పరిష్కారానికి ఒక్కరోజైనా సీఎంఓ నడిపారా అని పేర్కొన్నారు.బాధిత పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన పాపాన పోలేదన్నారు.వైయస్సార్సీపి జన్మహక్కు వెన్నుపోటు అని,టీవీ యాంకర్ శ్యామలతో యాంకరింగ్ చేపించడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని వైఎస్ఆర్సిపి ఖునీ చేస్తే 50వేల ఎకరాల్లో అమరావతి రాజధాని నిర్మాణం కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేస్తే,అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నియోజకవర్గంలో 40 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ప్రకటించారు.రాష్ట్ర ఖజానా ఖాళీ అయిన వివిధ రూపాల్లో నిధులు సమీకరించి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.టిప్పర్ ఇసుకను 20 వేలకు అమ్మితే అ వాహనం ఆర్.సి,ఎఫ్.సి క్యాన్సిల్ చేసి,వాహనాన్ని సీజ్ చేయిస్తామని హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ 16 వేలకుపైగా అమ్మకూడదని స్పష్టం చేశారు.అనంతరం రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ బటన్ నొక్కి ప్రజలకు డబ్బులు వేస్తే అదే బటన్ నొక్కి ఓటర్ తమకు వెన్నుపోటు పొడిచారని వెన్నుపోటు దినం పాటించడం దురదృష్టకరమన్నారు.హెలికాప్టర్ ప్రమాదంలో తండ్రి మరణిస్తే శవాన్ని పక్కన పెట్టుకొని సీఎం కుర్చీ కోసం సంతకాలు చేపించిన వ్యక్తి వెన్నుపోటు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.సీనియర్ నాయకులు మోడెం సిద్ధప్ప,ఎస్.ఎం.రఫీ,రాటకొండ మధుబాబు,నవీన్ చౌదరి,బాలు స్వామి, రాధమ్మ,బైగారి భారతి నాయుడులు మాట్లాడుతూ ఏపీలో విధ్వంసకర పాలనకు జూన్ 4తో తెరపడిందని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుంద న్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం శూన్యమన్నారు. వైఎస్ఆర్సిపి ఇప్పటికైనా వైఖరి మార్చుకోకుంటే ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసలి కుంట నాగయ్య, నాగూర్ వలి (షో ఆప్ శీనా),బోనాసి జాన్ బాబు,జంగాల వెంకటరమణ,నీలకంఠ,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,వేమయ్య, నాదెళ్ల శివ,బావా జాన్,డ్యాన్స్ రెడ్డెన్న,గౌస్ అజాం,జిసిబి మధుసూదన్ రెడ్డి,చెంద్రాయుడు,మస్తాన్ వలి,జెసిబి వేణు,బండి పవన్ కుమార్,రామిశెట్టి రెడ్డి కేశవ,బాలమాలి శేఖర్,పసుపులేటి వినోద్ కుమార్,మనిగే భాస్కర్ నాయుడు,డబ్బిగాళ్ల భాస్కర్,డి.రమేష్ రెడ్డి,జివి నాయుడు,విజయమ్మ,హసీనాతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు షురూ



– జిల్లా నోడల్ ఆఫీసర్ కరుణాకర్,ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యాహక్కు చట్టం ప్రకారం,ప్రయివేటు పాఠశాలల్లో ఒకటవ తరగతి 25 శాతం ఉచిత ప్రవేశాలకు,మొదటి దశ విద్యార్థుల ఎంపిక పూర్తి అయినందున ఈ నెల 7వ తేదీలోపు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంపికైన పాఠశాలల్లో అడ్మిషన్ చేయాలని సమగ్ర శిక్షా జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి మరియు ఆర్టీఈ జిల్లా నోడల్ ఆఫీసర్ కరుణాకర్ పేర్కొన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం,ఉచిత అడ్మిషన్ పొందిన,చేనేత కార్మిక కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను,సీఎంఓ కరుణాకర్ మరియు మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రెడ్డిలు,గురువారము స్థానిక భాష్యం పాఠశాలలో అడ్మిషన్ చేయించారు.ఈ సందర్భముగా కరుణాకర్ మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు సంబంధించి,జిల్లాలో 456 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా,మొదటి విడత లాటరీలో 389 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.సీట్లు వచ్చిన విద్యార్థులను,తల్లిదండ్రులు ఈ నెల 7వ తేదీ లోపు వారికి కేటాయించిన ప్రవేటు పాఠశాలల్లో చేర్పించాలన్నారు.10వ తరగతి వరకు ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా విద్యార్థులకు ఉచిత విద్య లభిస్తున్నదన్నారు.ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా ఎంపికైన విద్యార్థులకు ఎటువంటి ఆక్షేపణ లేకుండా ప్రవేశాలు కల్పించాలన్నారు.7వ తేదీలోపు పాఠశాలలో చేర్చకుంటే,సీటు రద్దవుతుందని,తదుపరి రౌండులో మిగిలిన విద్యార్థులకు సీట్లు కేటాయించబడుతాయన్నారు.బలహీన వర్గాల ప్రజల కోసం, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేశు,చిన్నారెడ్డి,సాయి రాణి,నరసమ్మలు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఉచిత సీటు పొందిన విద్యార్థులు కీర్తన,మహిత్,పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్,క్లస్టర్ రీసోర్స్ పర్సన్ ఫణీ తదితరులు పాల్గొన్నారు.అలాగే నారాయణ పాఠశాలలో ఉచిత సీటు పొందిన మనోజ్ కుమారుకు ప్రిన్సిపాల్ షఫీ అడ్మిషన్ కల్పించారు.

# యోగాంధ్రతో, ఆరోగ్య ఆంధ్ర సాధించాలి : ఆర్డిఓ జాన్ ఇర్విన్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర, 2025లో భాగంగాఒకేభూమి, ఒకే ఆరోగ్యం అనే వినాదంతో కడప జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో యోగ, నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటం లో పురావస్తు శాఖ కోట, పార్క్ ప్రదేశంలో గురువారం యోగేంద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్రలో భాగంగా సిద్దవటం కోట పార్కు ప్రదేశంలో యోగ శిబిరం ఏర్పాటు చేశామని రోజుకు కేవలం 30, నిమిషాలు యోగా చేస్తే శారీరిక దృఢ త్వం మానసిక శాంతి సిద్ధిస్తాయని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి ఒక ఉత్తమమైన మార్గం యోగా అని తెలిపారు .యోగేంద్ర ద్వారా ఆరోగ్య జీవనశైలి ప్రతి ఒక్కరికి చేరే విధంగా యోగాంధ్రతో ఆరోగ్యాంధ్ర సాధించాలని అన్నారు, జిల్లా యోగా స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి పాఠశాల స్థాయిలో నిర్వహిస్తే యువతలో ఆరోగ్య చైతన్యం, పెరుగుతుందని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి యోగ నిర్వహించడం ఒక ఉత్తమమైన మార్గమని తెలిపారు ఈ కార్యక్రమంలో మెప్మా పిడి, కిరణ్ కుమార్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ జయ సింహ, తాసిల్దార్ ఆకుల,తిరుమలబాబు, మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి , ఆయుష్ వైద్యులు, మురళి బాబు, ఎస్ ఎం డి, హమీద్, అల్లోపతి వైద్యులు, డాక్టర్ ప్రకాష్, రంగలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, మండల ఎస్సై మహమ్మద్ రఫీ, మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్, ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, పంచాయతీ సెక్రటరీలు రెవిన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**నందలూరు, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో రాధాకృష్ణ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగిరెడ్డి పల్లెలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మానవాళి మనుగడలో భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టిక్రహిత దేశంగా మనమందరం పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నతనం నుండి మొక్కలు నాటే అలవాటును పిల్లల్లో తీసుకురావాలని ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలి అన్నారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేశారు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సేవలు వారికి అందేలా చూడాలన్నారు. యోగ పై ప్రజల్లో అవగా హన కల్పించాలనిసిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్. సచివాలయం టు కార్యదర్శి రమణ సచివాలయం సిబ్బంది ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్ఓలు పాల్గొన్నారు.



# విజయభారతి విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన ప్రతిభ అవార్డు

– అభినందించిన పాఠశాల కరస్పాడెంట్ డాక్టర్ ఎన్.సేతు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏప్రిల్ - 2025లో వెలువడిన 10వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో సత్తాచాటి విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు ఎ.మనోజ్ఞ,పి.రెడ్డి సుదీప్ 596 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన ప్రతిభా అవార్డును అందుకోవడం విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యాబోధనకు నిలువెత్తు నిదర్శనమని విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాడెంట్ డాక్టర్ ఎన్.సేతు పేర్కొన్నారు.ఇది విద్యార్థులకే కాకుండా విజయభారతి పాఠశాలకే గర్వకారణ మన్నారు.ఈ అద్భుతమైన ఫలితాలకు గర్వకారణంగా నిలచిన మా విద్యార్థులు వారి కుటుంబాలకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.పాఠశాల విద్యార్థులు



రాష్ట్ర,జాతీయస్థాయిలో రాణిస్తుండడం ప్రశంసనీయమని కొనియాడారు.విద్యార్థులను తీర్చిదిద్దడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న విజయభారతి పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయాన్ని సమిష్టిగా జరుపుకుందామని పిలుపునిచ్చారు.

# శ్రీనిధి రుణ బకాయిలపై ముమ్మర విచారణ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లో గతంలో పేరుకు పోయిన రూ 11,835,36 శ్రీనిధి బకాయిలపై గురువారం డిపిఎం వేణుమాధవ్, ఏజీఎం సంతోష్ కుమార్, ఏపీఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతి ల ఆధ్వర్యంలో ముమ్మరంగా విచారణ జరిగింది. ఈ విషయమై ఉదయం మండలంలోని కోటకొండ, జుంజురపెంట పంచాయతీలలో నిధుల దుర్వినియోగం పై అప్పటి సీసీ శ్రీనివాసులు ప్రమేయం ఉందని తెలియడం తో సంబంధిత సభ్యులతో విచారణ కమిటీ సభ్యులు చర్చలు జరిపారు. ఈ విచారణలో సభ్యులు సిసి ప్రమేయంపై ఫిర్యాదు చేయడంతో విచారణ అధికారులు ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించాలని సూచించారు. మండలంలోని మహిళా సంఘాలకు 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ 4.60 కోట్లు టార్గెట్ ఇవ్వగా ఈ ఆర్థిక సంవత్సరం 2025-2026 కు గాను మండలానికి 7 కోట్లు కేటాయించినా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మహిళా సంఘాలకు రుణాలు అందలేదు. శ్రీనిధి ఉన్నతాధికారులు గత బకాయిలను దృష్టిలో ఉంచుకొని ఎవరో ఒకరిద్దరు చేసిన అప్పుకు మండలంలోని వందలాదిమంది మహిళా సభ్యులకు రుణాలు ఇవ్వకపోవడం పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి శ్రీనిధి తో పాటు ఎక్కువగా ఎస్సీ వర్గాలు కలిగిన తంబళ్లపల్లె మండలానికి ఉన్నతి రుణాలు మంజూరు చేయాలని ఎస్సీ మహిళ సభ్యులు కోరుతున్నారు. ఈ విచారణలో సీసీలు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

# నూతన ఉత్సవ విగ్రహాలు గ్రామోత్సవం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం లో నూతన సీతా రామ లక్ష్మణ హనుమత్ కోదండరామ నూతన ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు మహిళలు కాయ కర్పూరం సమర్పించారు ఈ సందర్భంగా, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం కోదండరామస్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అనంతరం సీతారాముల కళ్యాణ కార్యక్రమం ఏర్పాటుకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని కళ్యాణం తిలకించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

## జనసేన పార్టీ కువైట్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు ఎర్రంశెట్టి హరిబాబు రాయల్ పుట్టినరోజు వేడుకలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ కువైట్ ఎన్నారై అధ్యక్షులు ఎర్రం శెట్టి సేవాసంస్థ అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని స్థానికఇంద్ర బస్ షెల్టర్ నందు అభిమానులు సిరియాలశివకుమార్ఆధ్వర్యంలో అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగినది. ఎర్రంశెట్టి సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం ద్వారాప్రజాఅభిమానాన్నిచూరగొన్న విషయం విధితమే. పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కటింగ్ పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులుముత్యాలకిషోర్‌కుమార్, నాగోలు అమర్, ముత్యాల హయాన్, పగడాలమణి ప్రసాద్,శ్రీకారంప్రకాష్,కనుపర్తి శంకరయ్య, దాసరిసురేంద్ర,జీవన్,సాయి.చరణ్, కనుపర్తి సంపత్, కూని కృష్ణ , దాసరి పృధ్వీరాజ్, మహేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

– కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్,విద్యార్థినులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కళాశాల ప్రాంగణంలో విద్యార్థిను లచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి వెంకటరమణ,ఆర్థిక శాస్త్ర ఉపన్యాసకురాలు మరియు సీనియర్ అధ్యాపకులు శివపార్వతి దేవి,పిడి మురళీధర్ రెడ్డి,ఇంగ్లీష్ లెక్చరర్ బాలరాజు,ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి తదితరులు స్వయంగా గుంతలు తవ్వి మొక్కలు నాటి వాటికి నీరు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ పర్యావరణ హితాన్ని కోరి ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణ కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని, మొక్కలు విరివిగా నాటాలని పిలుపు నిచ్చారు. మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థినులను చేపట్టాలని,భూమిని కలుషితం కాకుండా నీరు,గాలి కలుషితం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్క విద్యార్థిని తమ కుటుంబంలో తమ గ్రామంలో తమ రాష్ట్రంలో అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని పర్యావరణ సంరక్షణ బాధ్యతను చేపట్టాలని సూచించారు. పర్యావరణ సంరక్షణ సిద్ధారెడ్డి మరియు రమణారెడ్డిలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఇంటి ముందు ఇంటి పెరట్లో ఇంటి వెనక భాగాన బొప్పాయి,మునగ చెట్టు,వేప చెట్టు,పూల మొక్కలుగాని తప్పనిసరిగా పెంచాలని తెలిపారు. పర్యావరణ సంరక్షణ బాధ్యతగా చేపట్టాలని, సమిష్టి బాధ్యతగా ఎంచుకోవాలని పేర్కొన్నారు. శివ పార్వతి దేవి,కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డిలు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని తమ తల్లిదండ్రులకి పర్యావరణంపై అవగాహన కల్పించాలని,పర్యావరణ కాలుష్యం వలన భవిష్యత్ తరాలు ఏవిధంగా నష్టపోతాయో తెలియచేయాలన్నారు. అనంతరం విద్యార్థినులచే ప్లే కార్డులు జ్యూట్ బ్యాగులు ధరింపజేసి అధ్యాపకులు పర్యావరణ హితం కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు.

## ఓబిలి గ్రామం వాసి కువైట్‌లో ప్రమాదవశాత్తు మృతి



**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలం ఓబిలి గ్రామం వాసి షేక్ మొహిద్దిన్ జీవన ఉపాధి కోసం గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశం కువైట్ ఓ ఇంట్లో హౌస్ బాయ్‌గా పనిచేస్తూ జీవనం సాగిం చేవాడు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రమా దవస్తుత్వం బాత్రూంలో కిందపడి మర ణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతన కు భార్య ఇద్దరు కుమార్తులు ఉన్నారు. మరణించిన విషయం గ్రామస్తులు కు తెలియడంతో ఓబిలి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కలికిరి,కోడూరు మండలాల తహసీల్దార్ల కృషికి అభినందనలు

– ప్రశంసా పత్రాలను అందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

– ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారం చూపడం ప్రజలు.సమాజం పట్ల అంకితభావానికి నిదర్శనం





**రాయచోటి,మేజర్ న్యూస్ :** గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోనే తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కలికిరి మరియు కోడూరు మండలాల తాసిల్దార్లు ప్రజల సమస్యల పరిష్కారానికి చూపిన కృషిని అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడూరు మండలం చియ్యవరం గ్రామస్తులు, తమ గ్రామంలో గత 25 ఏళ్లుగా పరిష్కరించబడని దారి సమస్య గురించి తాహసిల్దార్‌కు పిజిఆర్ ఎస్‌లో అర్జీ ద్వారా విన్నవించుకోగా కోడూరు మండలం తాహసిల్దార్ గాపనిచేస్తున్న మహబూబ్ చాంద్, గ్రామస్తులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించారని పేర్కొన్నారు. కరికిలి మండలం పారపట్ల గ్రామంలోని కురువపల్లెలో గత 20 సంవత్సరాలుగా ఉన్న దారి సమస్యను ఆ గ్రామస్తులు రెవెన్యూ సదస్సులలో అర్జీ ద్వారా విన్నవించుకోగా కలికిరి మండలం తాసిల్దారుగా పనిచేస్తున్న మహేశ్వరి బాయ్ ఈ దారి సమస్యను గ్రామస్తులతో మాట్లాడిశాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం దొరకని దారి సమస్యలకు చర్చల ద్వారా పరిష్కారంచూపడం. కోడూరు మరియు కలికిరి మండలాల తాసిల్దార్ల నిబద్ధత మరియు సమాజం పట్ల అంకిత భావాలను తెలియజేస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉన్న తంబళ్లపల్లెలో చిచ్చు లేపకండి

మాజీ ఎంపీపీ నాంది రెడ్డప్ప

**తంబళ్లపల్లె జూన్ 5 మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చల్లని చంద్రబాబు పాలన సాగుతోందని వైకాపా స్వార్థం కోసం వెన్నుపోటు దినం పేరుతో చిచ్చులేపి ప్రశాంతంగా ఉన్న తంబళ్లపల్లెను నాశనం చేయొద్దని మాజీ ఎంపీపీ నాంది రెడ్డప్ప హితవు పలికారు. నేడు తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సారథ్యంలో తంబళ్లపల్లె అభివృద్ధి బాట పట్టిందని గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఇసుక, మైనింగ్, లిక్కర్, పేదల భూముల దోపిడి,స్కాముల పేరుతో తంబళ్లపల్లె సంపదను వేలకోట్లు దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు. తంబళ్లపల్లెలో వైకాపా ఆటలు సాగవని నిరంతరం ప్రజల కోసం కష్టపడుతున్న సీఎం చంద్రబాబు, తంబళ్లపల్లె ఇంచార్జ్ జయ చంద్రారెడ్డిల సారథంలో భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో టిడిపి విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు.

## ఎన్టీఆర్ సేవ ట్రస్ట్ ను ప్రారంభించిన కస్తూరి



అధిక సంఖ్యలో బ్లడ్ డొనేట్ చేసిన కూటమి కార్యకర్తలు – మినరల్ వాటర్ ప్లాంట్స్ మరియు బాడీ ఫ్రీజర్స్ వితరణ

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని చిట్వేలి పట్టణం నందు గురువారం నాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాకర్ల నాగార్జున ఏర్పాటు చేసినటువంటి ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ ఎన్నో రకాలుగా సేవ చేయవచ్చు కానీ... ప్రత్యక్షంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సొంత నిధులతో సేవ చేయడం చాలా గర్వించదగ్గ విషయం. దానిని మానవసేవే.... మాధవ సేవ అని ఈ సందర్భంగా మీకు తెలియ జేస్తున్నాను. అదేవిధంగా ఈరోజు ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు మినరల్ వాటర్ ప్లాంట్స్ మరియు రెండు బాడీ ఫీచర్స్ పేద ప్రజల కొరకు ఈరోజు ప్రారంభించడం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో పేద ప్రజల కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడుతో పాటు పారిశ్రామికవేత మాచినేని విశ్వేశ్వర నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.





# శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతరకు హాజరైన పొలిట్ బ్యూరో సభ్యులు, పంతగాని



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట పంచాయతీ నందు చలం పాలెం గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా కాంట్రాక్టర్ రవి రాజు ఆహ్వానం మేరకు పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రైల్వే కోడూరు టి డి పి నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ లు కలిసి గంగమ్మ తల్లి జాతరలో పూజా కార్యక్రమాలలో పాల్గొని, పూజా కార్యక్రమాలను నిర్వహించారు.వీరు ఇరువురుకాంట్రాక్టర్ రవి రాజు ఆహ్వానంతో గ్రామస్తులతో కలిసి పూజలందుకుని, అనంతరం విందులో పాల్గొన్నారు.గ్రామ దేవత గంగమ్మ ఆశీస్సులు ప్రజలందరికీ ఆరోగ్యం శాంతి అభివృద్ధి చేకూరలని గంగమ్మ తల్లి నుంచి కోరినట్లు వారు తెలియజేశారు.

# ఘనంగా జనసేన పార్టీ ఎర్రం శెట్టి హరిబాబు జన్మదిన వేడుకలు

**పెనగలూరు ,మేజర్ న్యూస్** : పెనగలూరు మండలంలో తనదైన శైలిలో జనసేన పార్టీలో చెరగని ముద్ర వేసుకున్నటువంటి సింగారెడ్డి పల్లి పంచాయతీ కంబాలకుంట గ్రామం నివసిస్తులైన ఎర్రం శెట్టి హరిబాబు రాయల్ జన్మదిన వేడుకలు గురువారం నాడు పెనగలూరు మండల పరిధిలోని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ వాసిగా జనసేన పార్టీ నాయకులు ఎర్రం శెట్టి హరిబాబు మొదటినుంచి జనసేన పార్టీ పురుడు పోసుకున్నప్పటి నుండి రాజకీయాల్లో పార్టీ పరంగా చేదోడు వాదోడుగా కార్యకర్తలకు నిలుస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు నేనున్నానని తన వంతు సహాయాన్ని అందజేస్తూ.మండలంలో నీ యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ, జనసేన పార్టీ కే కీలకంగా మండలం లో నిలిచారు. ఆయన సేవా కార్యక్రమాలు ఒక




మండలంలోని కాక తన గ్రామం నుండి పక్క జిల్లాలకు పేదవారికి ఏమి ఇబ్బంది వచ్చినా నేనున్నాను అంటూ అన్నగా అండగా నిలుస్తూ జనసేన పార్టీ తరపున ఎన్నో మంచి కార్యక్రమా లు చేపట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల జనసేన పార్టీ సీనియర్ యువ నాయకులు గొబ్బూరు హరికృష్ణ, ప్రసంగిస్తూ, మాలాంటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నటువంటి మా నాయకుడి జన్మదిన శుభ సందర్భంగా మండల పరిధిలో కేక్ కటింగ్ లు నిర్వహించి, అన్నదాన కార్యక్ర మం చేపట్టి తెలియజేశారు, అదేవిధంగా కంబాలకుంట గ్రామంలోని మరియు మండల పరిధిలోని పంచాయతీల యువత ఎర్రం శెట్టి హరిబాబుకి ప్రత్యేక జన్మదిన శు భాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోలింగంనరేష్,సాయి, మణిక ంఠ, గుత్తి మోహన్ కృష్ణ, పసుపులేటి అంజి, బత్తలశివాజీ,మొలకల సాయి, కొత్తపల్లి నాగ, ఎర్రంశెట్టిగిరి, దాది సాయి పవన్, నాగరాజు, శివ, తదితర గ్రామాల జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.